క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి


ప్రజలతో మాట్లాడుతున్న సీఐ జయచంద్ర

సంజామల: ప్రశాంత ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలని, అవాంఛనీయ సంఘటలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోవెలకుంట్ల సర్కిల్ సీఐ జయచంద్ర హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆల్వకొండ, లింగందిన్నె, కానాల గ్రామాలలో ఎస్‌ఐ రమేష్ రెడ్డి, కేంద్ర బలగాలతో కలసి సీఐ కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర సూచించారు. శుక్రవారం కోవెలకుంట్ల పట్టణంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వబోమన్నారు. శాంతి భద్రతలకు భంగం కల్పించే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల ఎస్‌ఐలు వరప్రసాద్, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బేతంచెర్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా బేతంచెర్ల సీఐ ప్రియతం రెడ్డి, ఆర్‌పీఎఫ్ సిబ్బందితో శుక్రవారం పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని సీఐ కోరారు.

యర్రగుడిలో టీడీపీ నాయకుల ఓవరాక్షన్

కొలిమిగుండ్ల: టపాసులు కాల్చొద్దు, మీటింగ్ జరపరాదని యర్రగుడిలో టీడీపీ నాయకులు ఓవరాక్షన్ చేశారు. గురువారం రాత్రి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెట్నికోట, కొలిమిగుండ్లలో ప్రచారం ముగించుకొని రాత్రి తొమ్మిది గంటలకు యర్రగుడికి చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ప్రధాన రహదారిలో ప్రచార రథంపై మీటింగ్ ఏర్పాటు చేశారు. కార్యకర్తలు టపాసులు కాల్చడంతో సమీపంలో ఉన్న టీడీపీ నాయకులు మద్యం మత్తులో అక్కడికి చేరుకొని వాగ్వివాదానికి దిగారు. ఇక్కడ టపాసులు కాల్చవద్దు, మీటింగ్ చెప్పొద్దని దుర్భాషలాడడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రతిఘటించారు. అక్కడే ఉన్న పోలీసులు లాఠీలకు పని చెప్పాల్సి వచ్చింది. తర్వాత స్టేషన్‌కు పిలిపించి టీడీపీ నాయకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రాజకీయ నాయకుల ప్రచారాన్ని అడ్డుకోవడం సమంజసం కాదని సూచించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

కోవెలకుంట్ల: మండలంలోని వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తుల నుంచి శుక్రవారం 41 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వరప్రసాద్ తెలిపారు. కలుగొట్ల గ్రామానికి చెందిన గురుమద్దు, వెంకట సుబ్బయ్య బైక్‌పై 21 మద్యం బాటిళ్లు తరలిస్తుండగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే భీమునిపాడు గ్రామానికి చెందిన నాగన్న 20 బాటిళ్లు తీసుకెళ్తుండగా దాడి చేసి బాటిళ్లు సీజ్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సంజామల: మండల పరిధిలోని కమలపూరి, హోత్రమాన్‌దిన్నె గ్రామాలలో ఇద్దరు వ్యక్తుల నుంచి 69 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ రమేష్ రెడ్డి శుక్రవారం తెలిపారు. కమలపురి గ్రామానికి చెందిన బందెల నడిపి సబ్బదాసరి, నీసు ఈశ్వరయ్య మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మంత్రిపై అసత్యారోపణలు సహించం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్ : మంత్రి బుగ్గనపై అసత్యారోపణలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దినేష్‌గౌడ్, చంద్ర, రైల్వే నాగేంద్ర, సాధిక్‌లతో కలిసి ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మంత్రిపై విమర్శలు చేస్తున్న టీడీపీ నాయకుడు మర్రి రమణ తనస్థాయిని గుర్తించుకోవాలని సూచించారు. మర్రిరమణ పట్టణ నడిబొడ్డున ఏళ్లకు ఏళ్లుగా ఆక్రమించుకున్న ప్రజోపకరమైన స్థలాలు, రహదారులను మున్సిపల్ అధికారులు కూలగొట్టారనే అక్కసుతో మంత్రిపై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నూతన కూరగాయల మార్కెట్ భవన నిర్మాణాన్ని రూ.18.20 కోట్లతో నిర్మించామన్నారు. ఇందులో రూ.6కోట్లు బ్యాంకు రుణం తీసుకున్నామన్నారు. ఈ భవనం నుండి రూ.10లక్షలు ఆదాయం ప్రతి నెల లభిస్తుండగా రూ.6లక్షలు కంతులు చెల్లిస్తున్నామన్నారు. మిగిలిన రూ.4లక్షలు మున్సిపాలిటీకి ఆదాయం లభిస్తుందని వారు పేర్కొన్నారు. అభివృద్ధి నిరోధకులైన మర్రి రమణ, గుమ్మకొండకు చెందిన 420 దశరథరామిరెడ్డి చరిత్ర పట్టణ ప్రజలందరికీ తెలుసనన్నారు. ఇంకొకసారి మంత్రిపై అర్థం, పర్థం లేని ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అద్భుతం... అనిర్వచనీయం!

- రూ.1200కోట్లతో డోన్ పట్టణాభివృద్ధి
- మంత్రి బుగ్గన చొరవతో మారిన రూపురేఖలు
- కళకళలాడుతున్న ద్రోణాచలం

డోన్ : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మోడల్ నియోజకర్గంగా రూపుదిద్దుకుంది. ప్రభుత్వం నుంచి డోన్ నియోజకవర్గానికి రూ. 3,500 కోట్లు మంజూరు చేయించుకున్న మంత్రి బుగ్గన డోన్ పట్టణాభివృద్ధికి రూ.1200 కోట్లు కేటాయించారు. దీంతో పట్టణం రూపురేఖలు మారిపోయాయి. నూతన ప్రభుత్వ భవనాలు, అధునాతన మార్కెట్, సీసీ రోడ్లు, స్విమ్మింగ్ పూల్స్, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ తదితర వసతులతో ద్రోణాచలం కళకళలాడుతుంది. ఐదేళ్ల క్రితం వచ్చిన వ్యక్తులు ఇప్పుడొస్తే.. ఇది డోన్ పట్టణమేనా అనే అనుమానం రాకతప్పదు. డోన్ పట్టణంలో జరిగిన అభివృద్ధి అద్భుతం... అనిర్వచనీయమని స్థానికులే కాదు... గ్రామీణులు సైతం సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి బుగ్గనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రూ.40కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, రూ.16 కోట్లతో మున్సిపల్ పరిపాలనా భవన్ రూ.4కోట్లతో కియా నాలెడ్జ్ సెంటర్ రూ. 60కోట్లతో టిడ్కో గృహ సముదాయం రూ.8కోట్లతో నగరవనం అభివృద్ధి, రూ.80కోట్లతో 4వేల గృహాలతో కూడిన 2 జగనన్న కాలనీలు ప్రత్యేక ఆకర్షణగా



డోన్‌లో నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి

నిలిచాయి. అదేవిధంగా రూ. 70 కోట్లతో కంబాలపాడు, యు.కొత్తపల్లె క్రాస్ రోడ్లలో అండర్ పాస్ బ్రిడ్జిలతో పాటు ఎన్ హెచ్ 44 కు 3 కిలోమీటర్ల దూరం సర్వీస్ రోడ్డు ఆకట్టుకుంటుంది. రూ. 4కోట్లతో స్విమ్మింగ్ పూల్, రూ.3కోట్లతో 7 కొత్త పార్క్‌ల ఏర్పాటు, యోగా సెంటర్, ఇన్నర్ వీల్‌క్లబ్ భవనం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు రూ.5 కోట్లతో క్లబ్ హౌస్, రూ.4 కోట్లతో ఇండోర్ స్టేడియాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. మరో రూ.20కోట్లతో ఆధునిక కూరగాయల మార్కెట్, రూ.23.20 కోట్లతో సబ్ కోర్టు, రూ. 3 కోట్లతో సబ్‌ట్రెజరీ కార్యాలయం, రూ.1కోటి టెన్నిస్, సెటిల్ కోర్ట్‌ల నిర్మాణం, రూ.60 కోట్లతో బీసీ బాలుర, బాలికల రెసిడెన్సియల్ కళాశాలలు, మరో రూ.కోట్లతో కేంద్రియ విద్యాలయం ఏర్పాటు జరిగింది. రూ.3 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం, రూ.20 కోట్లతో మున్సిపల్ అంతర్గత రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుతో ప్రధాన రహదారి మెరుస్తుంది. రూ. 3కోట్లతో అబ్బిరెడ్డి చెరువు వద్ద బోట్ షికారు కేంద్రంతో పాటు, టూరిజం హోటల్ ఏర్పాటులాంటి అనేక అభివృద్ధి పనులు తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అంటే ఇది అంటూ మంత్రి బుగ్గనతోపాటు సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు డోన్ పట్టణ ప్రజలు.


సెంట్రల్ లైటింగ్ సిస్టంతో మెరుస్తున్న డోన్ కొత్త బస్టాండ్ రోడ్


ఆర్అండ్‌బీ వసతి గృహం


డోన్‌లో నిర్మించిన పురపాలక భవనం


అబ్బిరెడ్డి పల్లె చెరువు వద్ద బోటు షికారు కేంద్రం

మార్పును గుర్తించండి.. ఆదరించండి


ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

డోన్ టౌన్ : డోన్ నియోజకవర్గంతో పాటు పట్టణంలో జరుగుతున్న మార్పును, అభివృద్ధిని గుర్తించాలని, మరోమారు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక వెంకటాచలం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘీయుల ఆత్మీయ సమావేశానికి మంత్రి బుగ్గన హాజరై ప్రసంగించారు. పట్టణంలో వర్తకులు ఇబ్బంది పడకుండా ప్రశాంత వాతావరణం కల్పించామన్నారు. విద్య,వైద్య రంగాలతో పాటు ఆహ్లాదం, వినోదం, ఆరోగ్యం కోసం యోగా కేంద్రాలు, పార్క్‌లు, స్విమ్మింగ్ పూల్స్ సైతం ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని గుర్తు చేశారు. త్వరలో గోరుకల్లు రిజర్వాయరు నుంచి శుద్ధజలాన్ని సరఫరా చేయబోతున్నామన్నారు. అభివృద్ధి చేసిచూపిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కౌన్సిలర్లు పాలుట్ల రఘురాం మీనాక్షి, మిట్టా ఉమామహేశ్వరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు రవికుమార్, మేడా రఘు, పాలుట్ల రఘు, జోన్నలగడ్డ శ్రీను, రాజా, ఆర్సీ సుబ్రహ్మణ్యం, చిప్పగిరి ప్రసాద్, బచ్చు చక్రి, రాంపుల్లయ్య, మురారి నరసింహయ్య, కోచ్చెర్వు రమణయ్య, రాజా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.351 కోట్లతో తాగునీటి సమస్యకు పరిష్కారం

- వాటర్‌గ్రిడ్ కింద త్వరలోనే ఇంటింటికీ శుద్ధజలం
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ : సీఎం జగన్ సహకారంతో డోన్‌ను మోడల్ నియోజకర్గంగా తీర్చిదిద్దామని, పట్టణాలతోపాటు గ్రామాల్లోనూ పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపుతున్నామని, రూ.351కోట్లతో చేపట్టిన వాటర్ గ్రిడ్ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ట్యాంకర్లు, బిందెలతో పని లేకుండా ఇంటింటికీ శుద్ధజలం సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని కమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీలు మారిన స్వార్థ పరులను మంత్రి గుర్తుచేస్తూ వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత రిటన్ గిఫ్ట్ ఇస్తామన్నారు. స్వప్రయోజనాల కోసం తరచుగా పార్టీలు మారే వారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. కమలాపురం గ్రామాభివృద్ధికి ఈ ఐదేళ్ల కాలంలో రూ.10కోట్లు ఖర్చు చేశామని మంత్రి బుగ్గన వెల్లడించారు. కమలాపురం గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆధరాభిమానాలకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడినై ఉంటానన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, నాయకులు డి.కె. గోపాల్‌రెడ్డి, బుగ్గన జయచంద్రారెడ్డి, బొబ్బల శివరామిరెడ్డి, బుగ్గన మధుసూధన్‌రెడ్డి, రేగటి రామేశ్వర రెడ్డి, ఎద్దుల శ్రీనివాసరెడ్డి, ఇటిక్యాల లక్ష్మయ్య, నర్ల రాంభూపాల్‌రెడ్డి, రామాంజులు రెడ్డి, ఎద్దుల గోపాల్‌రెడ్డి, మూలింటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి జనసంద్రం


రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

ప్యాపిలి: మండల కేంద్రం ప్యాపిలిలో శుక్రవారం సాయంత్రం మంత్రి బుగ్గన నిర్వహించిన రోడ్‌షో విజయవంతమైంది. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలిరావడంతో ప్యాపిలి జనసంద్రమైంది. మధ్యాహ్నం మూడు గంటల నుంచే ప్రధాన వీధుల్లో యువత చేపట్టిన బైక్ ర్యాలీ హోరెత్తింది. జై జగన్..జైజై బుగ్గన నినాదాలు మిన్నంటగా వైఎస్సార్‌సీపీ జెండాల రెపరెపలాడాయి. కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన సభ కిక్కిరిసిపోయింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రిని గజమాలతో ముంచెత్తారు. బహిరంగ సభ అనంతరం పట్టణ ప్రధానవీధుల మీదుగా సాగిన రోడ్‌షోలో జనం నీరాజనం పలికారు. ప్రతిపక్షంపై మంత్రి చేసే విమర్శలకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, మండల కోఆప్షన్ మెంబర్ రసూల్, ఎంపీటీసీ జయరామయ్య, జలదుర్గం సర్పంచ్ దస్తగిరి, నాయకులు కమతం భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, జంగం చంద్రశేఖర్, రాజా మురళీకృష్ణ, వి. శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కొండయ్య, రజనీ రెడ్డి, సోమశేఖర్, పర్వతం వాసురెడ్డి, బషీర్, రామసుబ్బయ్య, మస్తాన్ ఖాన్, జమాల్ బాషా, శ్రీనివాసులు, జమాల్ బాష, జైపాల్ నాయుడు, గవ్వల నాగరాజు, చిన్న సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.


మంత్రిపై గులాబి వర్షం కురిపిస్తున్న అభిమానులు

మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలబడాలి

కొలిమిగుండ్ల: ఐదేళ్ల పాటు అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోమారు అండగా నిలబడాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కోరారు. మండల పరిధిలోని పెట్నికోటలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ చేసిన మేలు గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని హామి ఇచ్చి మోసగించారని గుర్తు చేశారు. ఎన్నికల నేపథ్యంలో బాబు సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని, ఓటుతో మరోమారు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. మే13న ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


వృద్ధురాలితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె : మండలంలోని ఇల్లూరుకొత్తపేట టీడీపీ మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డితో పాటు 20 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక ఎమ్మెల్యే స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తో పాటు వెంకట్రామిరెడ్డి మధనమోహన్‌రెడ్డి నాగిరెడ్డి, వెంకటరెడ్డి, రహమతుల్లా, కుమ్మరి మురళీ, నరేష్‌రెడ్డి, పుల్లయ్య, ఎరుకలిబాలరాజు, బాలన్న, చాకలి పెద్దరాయుడు దాసు, ఓబులేసు, శేఖర్, భాస్కర్, హరిష్ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్ రమణ, కాటసాని రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఇల్లూరుకొత్తపేట వాసులు

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోవెలకుంట్ల: మండలంలోని భీమునిపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వరప్రసాద్ తెలిపారు. ఐదుగురు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి వారి నుంచి రూ. 5,570, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

చల్లబడిన వాతావరణం

కోవెలకుంట్ల: స్థానిక వ్యవసాయ సబ్ డివిజన్‌లో గురువారం రాత్రి మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండతీవ్రత అధికంగా ఉండి రాత్రి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుని ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. సబ్‌డివిజన్‌లోని కోవెలకుంట్ల మండలంలో 28 మి.మీ, అవుకు మండలంలో 3.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

జగనన్న వెంటే జనం


- ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని


అవుకు: సీఎం జగన్ మోహన్‌రెడ్డి వెంటే జనం ఉన్నారనేందుకు ఇక్కడికి వచ్చిన ప్రజలే ప్రత్యక్ష సాక్ష్యమని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం అవుకుతోపాటు కోనాపురం గ్రామాల్లో కాటసాని ఓబుల్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే రోడ్ షో నిర్వహించారు. ముందుగా చల్లా కార్యాలయం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీగా వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి వచ్చి ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసానికి ఘనంగా స్వాగతం పలికారు. వారిని గజమాలతో వారిని సత్కరించారు. అనంతరం అశేష జనవాహినితో కలిసి పట్టణంలోని కూడలికి చేరకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, తనతోపాటు ఎంపీగా పోచాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, రామన్న, అయ్యపురెడ్డి, కంపిలి నారాయణ, నీరుకట్టు కిట్టు, వాయునంద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోలో పాల్గొన్న పోచా, కాటసాని, చల్లా


బీసీని నమ్మితే నట్టేట ముంచుతాడు

ప్రజలు బీసీ జనార్ధన్ రెడ్డిని నమ్మితే నట్టేట ముంచుతాడని, సొంత కార్యకర్తలకే భరోసా ఇవ్వలేని వ్యక్తి ప్రజలకేమి భరోసా ఇస్తాడని ఎమ్మెల్యే కాటసాని విమర్శించారు. 2014 ఎన్నికల్లో అవుకు ప్రజల సహకారంతో గెలిచి ఈ పట్టణానికి ఏమి చేసావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ మోహం పెట్టుకొని ఓట్లు అడగటానికి వచ్చావంటూ నిలదీశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అవుకు పట్టణానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.58.24 కోట్లు ప్రజల ఖాతాల్లోకి నేరుగా అందించామని, మరో రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ప్రజలు మావైపే ఉన్నారని, బీసీ జనార్ధన్‌రెడ్డి ఇక ఎల్లకాలం మాజీగానే ఉంటాడని ఎద్దేవా చేశారు.


అవుకు: శింగనపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని మేధాశ్రీ రెడ్డి


కొలిమిగుండ్ల : చింతలాయిపల్లెలో ప్రచారంలో పాల్గొన్న నాగవేణి, అంబటి సులోచన


ముదిగేడు: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డి, అల్లి, విజయ భాస్కర్ రెడ్డి


సంజామల: ఆకుమల్లలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బనగానపల్లె, డోన్ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు అందజేస్తు న్నారు. డోన్ ఎమ్మెల్యేగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని, బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు.


కొలిమిగుండ్ల :పెద్దవెంతుర్లలో ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి, ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి


బనగానపల్లె : ఇంటింటి ప్రచారం చేస్తున్న సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, నాయకులు కుమ్మితి బాలరోషిరెడ్డి


బేతంచెర్ల: డ్రైవర్స్ కాలనీల్లో ప్రచారం చేస్తున్న బుగ్గన అర్జున్ రెడ్డి, చలం రెడ్డి


డోన్: 22వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న, పోస్టు ప్రసాద్, నాయకులు


డోన్: 15వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ టమటం లక్ష్మి


డోన్:18వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్లు రైల్వే నాగేంద్ర, కటిన వేణు